# సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం


సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న గులాబీ శ్రేణులు

మహాముత్తారం, నవంబర్9: సీఎం కేసీఆర్ చిత్ర పటానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం పాలాభిషేకం చేశారు. మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం ను మండలం చేస్తానని సీఎం కేసీఆర్ ఈ నెల 7న మంథనిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వద సభలో ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లో బోర్లగూడెం గ్రామాన్ని మండలం చేస్తానని చెప్పడంతో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట వనజకొండాల్‌రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీరా ధరమ్‌సింగ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రయ్య, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు ఠాకూర్ లక్ష్మణ్‌సింగ్, మాజీ సర్పంచ్‌లు బైరి కొమ్మయ్య, మాదరి సమ్మయ్య, ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షుడు వావిళ్ళ చంద్రయ్య, యువజన విభాగం అధ్యక్షుడు రామగిరి రాజు, ఉప సర్పంచ్ సువర్ణ మల్లేశ్, వార్డు సభ్యులు చిరంజీవి, బొబ్బల భారతి దేవేందర్, రాజబాపు, నాయకులు మాదరి స్వామి, వావిళ్ల వినయ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువ వేస్తున్న పుట్ట మధు

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మహదేవపూర్,నవంబర్ 9 : బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం కొనసాగుతుంది. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు సమక్షంలో సీనియర్ నాయకులు మురుకుట్ల రాజు ,జాగిరి నగేశ్ ఆధ్వర్యంలో ఎన్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుకట్ల గట్టయ్య తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో పాటు పుట్ట మధు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జాగిరి వెంకటేశ్, ముక్కెర రాకేశ్, శ్యాంసుందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గులాబీపార్టీలో చేరిక**

మహాముత్తారం, నవంబర్9: మండలం లోని నర్సింగాపూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్కిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, రాజు, తిప్పనపల్లి రమేశ్, కొర్రోళ్ల తిరుపతిరెడ్డి, కొర్రోళ్ల సమ్మిరెడ్డి, అత్తిని దేవేందర్ పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న లింగంపల్లి శ్రీనివాస్ రావు

# ‘స్టేషన్’ జనపురం..

- ఉప్పెనలా తరలివచ్చిన గులాబీ శ్రేణులు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి
- హాజరైన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : ఎటుచూసినా వేలాదిగా తరలివచ్చిన జనం.. ఉప్పెనను తలపించేలా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు.. జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలు.. గులాబీ పార్టీ కార్యకర్తలు, సబ్బండవర్గాలతో గురువారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో రామ్మూరికి నామినేషన్ పత్రాలు అందజేశారు. మొదటి సెట్‌ను జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, కడియం కావ్య, జోగు కుమారస్వామితో కలిసి నామినేషన్ వేశారు. రెండో సెట్‌ను మధ్యాహ్నం 2.45 గంటల ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, పెసరు రమేశ్, గాదెపాక అయోధ్యతో కలిసి దాఖలు చేశారు. భారీ ర్యాలీలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు బతుకమ్మలు, పీరీలతో కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, కోలాట కళాకారులతో ఎంపీడీవో కార్యాలయం నుంచి శివాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. శివాజీ సర్కిల్ వద్ద నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ముందుగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి నామినేషన్‌కు తరలి వచ్చిన జనాన్ని చూస్తే ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ల పరుగెడుతాయన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు అడ్డా అని, గతంలో కడియం శ్రీహరి ఈ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. ఇద్దరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం శ్రీహరికి అవకాశం ఇచ్చారని, భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

**ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ..**
**– బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి.**

గత ఎన్నికల్లో తనను ఎంపీగా, డాక్టర్ తాటికొండ రాజయ్యను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో దీవించారు. ఈ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ నన్ను ఆశీర్వదించారు. నామినేషన్‌కు వచ్చిన పార్టీ శ్రేణులను చూస్తుంటే నియోజకవర్గంలో పార్టీ ఎంత పటిష్టంగా ఉందో అర్థమవుతుంది. ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎమ్మెల్యే రాజయ్య, మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో లెదర్ పార్క్ పునరుద్ధరిస్తా. నిరుపేద దళిత కుటుంబాలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటా. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా.

## కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు

మంథని, నవంబర్ 9: స్థానిక కృష్ణవేణి స్కూల్ పాఠశాల విద్యార్థులు ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు సత్యజిత్, నాగ ప్రజ్వల్, సిరాజ్ హుస్సేన్, రోహిత్ శర్మ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

# పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలి


మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కాటారం : ప్రజలకు పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మంథని, నవంబర్ 9: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తరపున పార్టీ నాయకులు మంథనిలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 9వ వార్డులో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు పుట్ట మధూకర్ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ వీకే. రవి, కో–ఆప్షన్ సభ్యులు యాకుబ్, రాధాకృష్ణ, నాయకులు పుట్ట పద్మ, నక్క శంకర్, గొబ్బూరి వంశీల ఉన్నారు.

**గ్రామాల్లో..**

మంథని రూరల్, నవంబర్ 9: మండలంలోని కాకర్లపల్లి, సూరయ్యపల్లి, ఖానాపూర్, నెల్లిపల్లి, పుట్టపాక, గోపాల్‌పూర్, అక్కెపల్లిలతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. స్థానికంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్‌యాదవ్, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు ఆకుల కిరణ్‌లు పాల్గొన్నారు.

**మహదేవపూర్‌లో..**

మహదేవపూర్,నవంబర్ 9 :మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకూ ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాటారంలో..**

కాటారం, నవంబర్ 9 : బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం మండలంలో విస్తృత ప్రచారం చేపట్టారు. మండలంలోని ఇప్పలగూడెం, జాదరావుపేట, వీరాపూర్, గుమ్మల్లపల్లి, ఒడిపిలవంచ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు పర్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులు జక్కు రాకేశ్, మండల పార్టీ అధ్యక్షుడు తోట జనార్ధన్, సంతోషం శ్రీనివాసరెడ్డి అధిక సంఖ్యాలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.